


# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 24-09-2023 సంపుటి : 06 సంచిక : 25 పేజీలు : 8 వెల : రూ 3-00

# విజయదశమికే విశాఖ నుంచి పాలన..

విశాఖపట్నం: విశాఖ రాజధాని అంశాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రాజధాని అంశానికి ఎవరు సహకరించినా స్వాగతిస్తామని తెలిపారాయన. విశాఖ రాజధాని జాయింట్ యాక్షన్ కమిటీ నిర్వహించిన భేటీకి శనివారం మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి హాజరయ్యారు వైవీ సుబ్బారెడ్డి. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విశాఖలో సీఎం కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన చర్యలు దశలవారీగా చేపడతాం. విజయదశమి నుంచి పాలనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఇప్పటికే కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. అలాగే.. అక్టోబర్ 15న విశాఖ రాజధానిని స్వాగతిస్తూ భారీ కార్యక్రమం చేపట్టే యోచనలోఉన్నట్లు తెలిపారాయన. "విశాఖ వందనం" పేరుతో అన్ని వర్గాల ప్రజలతో కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అన్ని సమకూర్చుకున్న తర్వాతే విజయదశమి నుంచి విశాఖ నుంచి సీఎం జగన్ పాలనా ముహూర్తం ఖరారైందని వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు వీఎంఆర్‌డీలో చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. రాజధాని బిల్డింగ్‌ల ఎంపిక, సన్నద్ధతపై సీఎస్ చర్చించారు. విశాఖలో రాజధాని ఏర్పాట్లపై అనంతరం ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రాక కోసం విశాఖలో జరిగే మౌలిక సదుపాయాలు, అభివృద్ధిని త్వరలో అందరూ చూస్తారని అన్నారు. విశాఖలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళికలపై చర్చించామని తెలిపారాయన. విశాఖలో ఇప్పటికే ఆమోదం పొందిన జాతీయ స్థాయి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్‌ల అమలు కోసం కొన్ని సూచనలు చేశామని జవహర్ రెడ్డి తెలిపారు. నీతి ఆయోగ్ ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన 20 నగరాలలో విశాఖ ఒకటి కావడం శుభ పరిణామమని.. 2047 వికసిత్ భారత్ కోసం ఎంపిక చేసిన




నాలుగు నగరాలలో విశాఖ ఒకటని ఈ సందర్భంగా సీఎస్ జవహర్ రెడ్డి ప్రస్తావించారు.

## ఈ స్టేడియం ఆ మహాదేవుడికే అంకితం: ప్రధాని మోదీ




ప్రముఖ పుణ్యక్షేత్రం, కాశీ విశ్వనాథుడు కొలువైన వారణాసి లో నూతన అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, కార్యదర్శి జై షా, టీమ్‌ఇండియా దిగ్గజాలు సచిన్ తెందూల్కర్, సునీల్ గావస్కర్, రవిశాస్త్రి, కపిల్ దేవ్ తదితరులు పాల్గొన్నారు. స్టేడియానికి శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడారు. "ఈరోజు వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి శంకుస్థాపన జరిగింది. మహాదేవుడి నగరంలో నిర్మిస్తున్న ఈ స్టేడియం ఆయనకే అంకితం. ఇది పూర్వాంచల్ యువతకు వరం కానుంది. ప్రపంచం మొత్తం క్రికెట్ ద్వారా భారత్‌తో కనెక్ట్ అయింది. క్రికెట్ ఆడేందుకు ఇప్పుడు కొత్త దేశాలు ముందుకు వస్తున్నాయి" అని మోదీ అన్నారు. 'నమో' అని రాసి ఉన్న టీమ్‌ఇండియా జెర్సీని ప్రధానికి సచిన్ తెందూల్కర్ అందజేశారు. బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా.. మోదీకి క్రికెట్ బ్యాట్‌ను జ్ఞాపికగా బహుకరించారు. అంతకుముందు వారణాసికి చేరుకున్న భారత దిగ్గజ క్రికెటర్లు సచిన్, కపిల్‌దేవ్, సునీల్ గావస్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్ కాశీవిశ్వనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలను సుప్రీంలో సవాల్ చేసిన చంద్రబాబు



దిల్లీ: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్కిల్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో చంద్రబాబు తరఫు న్యాయవాదులు పిటిషన్ వేశారు. తనపై ఏసీబీ కోర్టు ఇచ్చిన రిమాండ్‌ను క్వాష్ చేయాలని పిటిషన్‌లో చంద్రబాబు కోరారు. సోమవారం ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి ఎదుట ప్రత్యేకంగా మెన్షన్ చేసి.. వెంటనే విచారణ చేపట్టాలని కోరే అవకాశం ఉంది. దర్యాప్తు తుది దశలో ఉన్నందున కేసులో జోక్యం చేసుకోలేమంటూ చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే.

## తెదేపా- జనసేన పొత్తుపై స్పందించిన పురంధేశ్వరి

విశాఖపట్నం: రాష్ట్రంలో పొత్తులపై అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి మరోసారి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీతో పొత్తుపై పవన్ కల్యాణ్ తమ అధిష్ఠానానికి వివరిస్తారని, ఆ తర్వాతే నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. పొత్తులపై కేంద్ర నాయకత్వం తమ అభిప్రాయాలు కూడా తీసుకుంటుందని స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా అందుకు రాష్ట్ర నాయకత్వం కట్టుబడి ఉంటుందన్నారు. విశాఖలో పురంధేశ్వరి మీడియాతో మాట్లాడుతూ.. ప్రజావేదిక కూల్చివేత నుంచే రాష్ట్రంలో అరాచక పాలన మొదలైందన్నారు. ప్రభుత్వానికి ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వేధిస్తు న్నారని ఆరోపించారు. నిర్మా ణాత్మకంగా వ్యవహరించా ల్సిన ప్రభుత్వం.. కక్షపూరిత ధోరణితో వ్యవహరించడం బాధాకరమన్నారు.



## స్కాంలో ఉన్నది ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు: మంత్రి బొత్స

చంద్రబాబుపై మంత్రి బొత్స సెటైర్లు
అవినీతిపై పక్కా ఆధారాలున్నాయి
బాబు మద్దతిచ్చే వారు ఇప్పటికైనా ఆయన్ను ప్రశ్నించండి

విజయవాడ: టీడీపీ అధినేత చంద్రబాబుపై సెటైరికల్ పంచ్ వేశారు మంత్రి బొత్స సత్యనారాయణ. దొరికితే దొంగ.. దొరక్కపోతే దొర అన్నట్టుగా చంద్రబాబు ఇన్నాళ్లు ప్రవర్తించారు. ఇన్నాళ్ల తప్పులు చేసినా దొరకలేదు.. ఇప్పటికి దొంగ దొరికిపోయి జైలుకు వెళ్లారని చురకలంటించారు. అలాగే, స్కిల్ స్కాంలో అధికారుల పాత్ర ఉంటే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాగా, తాజాగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. స్కిల్ స్కాం కేసులో ప్రేమ చంద్రారెడ్డి మీద మాకు ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. స్కాంలో ఎవరి పాత్ర ఉంటే వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. అధికారులు అభ్యంతరం చెప్పిన తర్వాతే ఫైల్ సీఎం దగ్గరకు వెళు ంది. దానికి ముఖ్యమంత్రిదే బాధ్యత ఉంటుంది. రిమాండ్ కొనసాగింపు సందర్భంగా తానేం తప్పు చేయలేదని చంద్రబాబు అంటు న్నారు. అందుకే ప్రజాజీవితంలో ఉ న్న వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. అవినీతి చేయ కుండా పరిపాలన



సాగించాలి. ఇన్నాళ్లూ తప్పులు చేసినా దొరకలేదు. దొరికితే దొంగ.. దొరకకపోతే దొర అన్నట్టు చంద్రబాబు ఇన్నాళ్లూ వ్యవహరించారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇచ్చాక.. సీమెన్స్ కంపెనీ తన వాటా ఎందుకివ్వలేదు. మధ్యలో డిజైన్ టెక్ ఎలా వచ్చింది?. చంద్రబాబు తెలిసే తప్పు చేశారు. సీమెన్స్ కంపెనీ మంచి కంపెనీనే. కానీ, ఒప్పందం ప్రకారం జరగలేదు. సాఫ్ట్ వేర్ రూ.2900 కోట్లా?. సీమెన్స్ కంపెనీ నుంచి రావాల్సిన సాఫ్ట్ వేర్.. ఎక్విప్మెంట్ ఎందుకు రాలేదు?. రాష్ట్ర ప్రభుత్వ ధనాన్ని అన్యాక్రాంతం చేశారు. చంద్రబాబు చేసిన అవినీతిపై ఆధారాలు ఉన్నాయి. మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. మా ప్రభుత్వం అవినీతిని సహించదు. ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తామంటే కుదరదు. అవినీతి చేసిన వారు ఎంతటివారైనా చర్యలు తప్పవు. ఈరోజు పెద్ద పెద్ద అక్షరాలతో వార్తలు రాసిన పేపర్లు.. చంద్రబాబు ఎందుకు అవినీతికి పాల్పడ్డారో ఆయనను అడగాలి అని కామెం?ట్స్ చేశారు.

## తెలంగాణలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు?

హైదరాబాద్: ఎన్నికల ప్రక్రియలో వేగం పెరిగిందని, అందుకు అవసరమైన అన్నిచర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(అఝా) వికాస్ రాజ్ తెలిపారు. 24, 25 తేదీల నుంచి సమ్మరి రివిజన్ ప్రారంభమైందని, అది కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ఈవీఎంలన్నింటినీ చెక్ చేశామని, అధికారుల శిక్షణ కోసం ఈవీఎంలను తెప్పించామని చెప్పారు. బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను సీఈవో వికాస్‌రాజ్ ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వచ్చే నెలలో ఎన్నికలకు అవసరమైన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వంటివి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రిసైడింగ్




అధికారులు, పోలింగ్ అధికారులను గుర్తించడం, వారికి శిక్షణ ఇవ్వడం, పోలింగ్ స్టేషన్లు పరిశీలించి ఈసీఐ సూచనల ప్రకారం ఆయా ప్రాంతాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉన్నాయా? లేదా వంటివి పరిశీలించి లేకుంటే సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు, కేంద్ర బలగాలకు వసతి, రవాణా సౌకర్యం, వారికి విధుల కేటాయింపు వంటిపై అంశాలపై దృష్టిసారించామన్నారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్, ఈవీఎంల ర్యాండమైజేషన్ తదితర ఏర్పాట్లు, శిక్షణ కొనసాగుతున్నాయని తెలిపారు. అక్టోబరులో 3, 4, 5 తేదీల్లో రాష్ట్రానికి కేంద్ర ఎన్నికల బృందం రానుందని వికాస్ రాజ్ తెలిపారు. కేంద్ర బృందం రాష్ట్రంలోని రాజకీయ నాయకులతో, సీఎస్, డీజీపీ, కలెక్టర్లతో సమావేశమవుతుందని వెల్లడించారు. జనవరి నుంచి ఇప్పటి వరకు 15 లక్షల కొత్త ఓట్లు నమోదయ్యాయని, 3లక్షల ఓట్లు రద్దయ్యాయని తెలిపారు. ఫారం-6, 8లు 15వేలకు పైగా వచ్చాయన్నారు. ఓట్ల నమోదు ప్రక్రియ కొనసాగుతోందని వికాస్‌రాజ్ వెల్లడించారు.

## చంద్రబాబు విడుదలయ్యే వరకు దీక్ష కొనసాగిస్తా: కాలవ శ్రీనివాసులు



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు అక్రమమని ప్రజలకు తెలియజెప్పేందుకే నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నట్లు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు తెలిపారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో వరుసగా రెండో రోజు ఆయన దీక్ష కొనసాగించారు. చంద్రబాబు విడుదలయ్యేంత వరకు వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా 2 లక్షల మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చి.. ఉద్యోగాలు వచ్చేలా చంద్రబాబు కృషి చేశారని, అలాంటి వ్యక్తిని దురుద్దేశ పూర్వకంగా జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజస్వామ్యంపై నమ్మకం ఉన్న అధికారులెవ్వరూ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి సహకరించవద్దని శ్రీనివాసులు కోరారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు.. పరీక్ష మళ్లీ నిర్వహించండి.. టీఎస్‌పీఎస్సీని ఆదేశించిన హైకోర్టు



హైదరాబాద్: ఈ ఏడాది జూన్ 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను హైకోర్టు రద్దుచేసింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. మొత్తం 503 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 2.32 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అయితే పరీక్షలో బయోమెట్రిక్ వివరాలు తీసుకోలేదని, హాల్ టికెట్ నంబర్ లేకుండా ఓఎంఆర్ షీట్లు ఇచ్చారని పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. పరీక్షను రద్దు చేయాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అభ్యర్థుల పిటిషన్లను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పరీక్షను రద్దుచేస్తూ తీర్పు వెలువరించింది. పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్వహణా సంస్థను ఆదేశించింది. అయితే హైకోర్టు తీర్పుపై టీఎస్‌పీఎస్సీ డివిజన్ బెంచ్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తున్నది. పేపర్ లీకేజీ కారణంగా గ్రూప్-1 పరీక్ష ఓసారి రద్దయిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

ఆదివారం 24-09-2023

## సుందర కశ్మీరంలో మళ్లీ అలజడి

దట్టంగా అడవులు, కొండలు ఉండే ప్రాంతాలను ఎంచుకుని భద్రతా బలగాలపై దాడికి తెగబడటం ఇటీవలి కాలంలో మిలిటెంట్లు అనుసరిస్తున్న వ్యూహం. గత నెలలో ముగ్గురు ఆర్మీ జవాన్లను హతమార్చిన ప్రాంతం కుల్గామ్ కూడా దట్టమైన అటవీ ప్రాంతమే. కొండలు, కోనలు ఉండే అటవీప్రాంతంపై సమగ్ర అవగాహన ఉంటే తప్ప సైన్యం మిలిటెంట్లను తిప్పికొట్టడం సాధ్యం కాదు. తమకు బాగా పట్టున్న ఇలాంటి ప్రాంతాల్లో వారానికి సరిపడా ఆహారం, మందుగుండు సిద్ధం చేసుకుని ఒక పద్ధతి ప్రకారం మిలిటెంట్లు సైన్యాన్ని తామున్నచోటకు రప్పిస్తున్నారు. కొండలపై మాటుగాసి తమవైపు వస్తున్న బలగాలపై కాల్పులు జరపటం మిలిటెంట్లకు సులభమవుతోంది. ఎత్తయిన ప్రాంతంలో ఉండటం వల్ల భద్రతా బలగాలకు బాసటగా వచ్చే హెలికాప్టర్లపై సునాయాసంగా దాడులు చేయగలుగుతున్నారు. 370వ అధికరణను రద్దుచేసి, జమ్మూ?కశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టి నాలుగేళ్లు కావస్తోంది. అటు తర్వాత కశ్మీర్‌లో పరిస్థితి మెరుగు పడిందని, ఆర్థికంగా కోలుకోవటంతోపాటు భద్రతరీత్యా సురక్షితంగా ఉన్నదని బీజేపీ నేతలు చెబుతూ వచ్చారు. గతంతో పోలిస్తే కశ్మీర్‌కు పర్యాటకుల సంఖ్య పెరిగింది. నగరాలు, పట్టణాల్లో మిలిటెంట్ల ఆటలు సాగటం లేదు. కానీ అంతమాత్రానికే సంతృప్తి పడితే ప్రమాదకర పర్యవసానా లుంటాయని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మిలిటెంట్ల ఫోన్ సంభాషణలను వినటం, వారి ఆనుపానులు ఎక్కడ వున్నాయో కచ్చితంగా అంచనా వేయటంలాంటి అంశాల్లో సైన్యం విఫలమవుతోంది. మైదాన ప్రాంతాల్లో గతంతో పోలిస్తే పరిస్థితి మెరుగుపడింది. అక్కడ భద్రతా బలగాలకు సమాచార వ్యవస్థ పటిష్టంగా ఉండటంతో మిలిటెంట్ల ఆటలు సాగడం లేదు. ఉగ్రవాద దాడులు పెరగటం వెనక ఎప్పటిలాగే పాకిస్తాన్ హస్తం ఉండటం బాహాటంగా కన బడుతోంది. వాస్తవానికి పాక్ ఆర్థికంగా దివాలా తీసి, ఇప్పట్లో కోలుకునే అవకాశం లేని స్థాయికి చేరుకుంది. రాజకీయంగా సరేసరి. ఇమ్రాన్ ఖాన్‌ను గద్దెదించిన నాటినుంచీ సైన్యంపై సాధారణ ప్రజానీకంలో ప్రతికూలత పెరిగింది. మరోపక్క ఉగ్రవాదులకు నిధులు అందజేయటానికి తోడ్పడే సంస్థలనూ, దేశాలనూ నిరోధించేందుకు అంతర్జాతీయంగా ఏర్పాటైన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ పాకిస్తాన్‌పై నిఘా ఉంచింది. అయినా సరే అది తన వెనకటి గుణాన్ని వదులుకోవటానికి సిద్ధపడటం లేదని కశ్మీర్ తాజా పరిణామాలు చెబుతున్నాయి. ఇప్పుడు జరిగిన దాడులకు బాధ్యు లుగా చెప్పుకున్న ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్) పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబాకు అనుబంధంగా పుట్టుకొచ్చిందని మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. యాక్షన్ టాస్క్ ఫోర్స్ సంస్థ ఆంక్షలను అధిగమించటానికి పాకిస్తాన్ ఈ కొత్త ఉగ్ర సంస్థను సృష్టించిందని సులభంగానే గ్రహించవచ్చు. సరిహద్దులకు ఆవలినుంచే టీఆర్‌ఎఫ్‌కు ఆయుధాలు, డ్రగ్స్ అందుతున్న సంగతి కూడా నిర్ధారణ అవుతోంది. ఎన్‌కౌంటర్లను పరిశీలిస్తే బలగాలకు మార్గదర్శకాలిచ్చి వారిని నడిపించాల్సిన ప్రధాన అధికారులే బలవుతున్న సంగతి అర్థమవుతుంది. దాడులకు సీనియర్ అధికారులు నేతృత్వం వహించాలన్నది ఒకరకంగా మంచి నిర్ణయమే. ఇందువల్ల దాడుల్లో చురుగ్గా పాల్గొనేందుకు కింది స్థాయి జవాన్లు సంసిద్ధులవుతారు. అయితే దానికి తగినట్టుగా మిలిటెంట్లు మాటువేసిన ప్రాంతాన్ని నిర్ది ష్టంగా, నిర్దుష్టంగా నిర్ధారించుకోవటానికి అవసరమైన పరికరాలు వారికి అందుబాటులో ఉంచటం అతి ముఖ్యం. తగిన వ్యూహాన్ని రూపొందించటంలో, బలగాల్లో ఆత్మవిశ్వాసం నింపి, వారి నమ్మ కాన్ని గెల్చుకోవటంలో సీనియర్‌ల పాత్ర కీలకమైనది. అటువంటి అధికారులను కోల్పో వటం వల్ల భద్రతా బలగాలకు కలిగే నష్టం అంతా ఇంతా కాదు. ఇవన్నీ శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించినవి. వీటికి సమాంతరంగా కశ్మీర్‌లో మళ్లీ రాజకీయ ప్రక్రియ ప్రారంభించటానికి అవసరమైన చర్యలు తీసుకోవటానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలి. రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడ గొట్టాక అంతా మెరుగైందని బీజేపీ నేతలు చెబుతున్నా ఉగ్రవాదుల ఆగడాలు క్రమేపీ పెరుగుతున్న సంగతి కాదనలేనిది. పండిట్లపైనా, వలస వచ్చినవారిపైనా మిలిటెంట్ల దాడులు జరుగుతున్నాయని గతంలో కశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించిన బృందంలోని సభ్యురాలు రాధాకుమార్ ఇటీవలే గుర్తుచేశారు. కశ్మీర్‌లో నిరుద్యోగిత దేశ సగటుకన్నా మూడు రెట్లు ఎక్కువున్నదని ఆమె అంటు న్నారు. ఇప్పుడు ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం 2015 నుంచి మిలిటెన్సీకి దూరంగా ఉంది. అక్కడ గత ఏడెనిమిదేళ్లుగా చెప్పుకోదగిన ఘటనలు లేవు. అటువంటిచోట ఉగ్రవాదులు భద్రతా బలగాలపై దాడులు చేయగలిగారంటే ఆలోచించాలి.

# రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది

### –టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి



మంత్రాలయం, సెప్టెంబర్ 23, (విభారే న్యూస్ ): రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుంది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి గారు సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు వారు చంద్రబాబు కు మద్దతు గా మేము సైతం అంటు మంత్రాలయం లో తెదేపా ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి గారు అధ్వర్యంలో 12 వ రోజు రీలే నిరహ?ర దీక్ష లో కౌతాళం మండలం క్లస్టర్, యూనిట్, బూతు ఇన్ చార్జ్ లు రీలే నిరహ?ర దీక్ష లో కుర్చున్నావారు మందుగా జాతి పీత మహ?త్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బయపడే ప్రసక్తే లేదు అని మా నాయకుడు చంద్రబాబు కడిగిన ఆణిముత్యం లా బయటికి వస్తాడు అని పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చిన అమరావతి ప్రాంత తుళ్లూరు కు చెందిన రైతులు మద్దతు తెలియజేశారు ఈ దీక్ష లో కుర్చున్నావారు క్లస్టర్ ఇన్ చార్జ్ లు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కోట్రేష్ గౌడ్,వెంకటరెడ్డి,రమేష్ గౌడ్,కురుగోడు ,టిపుసుల్తాన్,కాత్రికి చంద్ర, సిద్ధు, గోపాల్ నాయక్,ఉమేష్,మంజునాత్ డేని, గోట్టయ్య,కావాలి ఈరప్ప,దుద్ది ఉసేని,హల్వి ఉసేని, మల్లప్పగౌడు,ముసన్న గౌడ్,దేవన్న గౌడ్,రంగస్వామి, రహ్మాన్,తిరుమల రెడ్డి,గురుస్వామి, ఆదేప్ప,సోము,రమేష్,డేవిడ్ తో పాటు అన్ని బూతు ఇన్ చార్జ్ లు, తదితరులు కుర్చున్నావారు ఈ దీక్ష కు సంఘీభావం తెలియజేసిన వారు దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు సాయిబాబా, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్,బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నాత్ రెడ్డి, తెలుగు యువత కోసిగి మండలం అధ్యక్షులు నాడిగేని మహదేవ్,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు,చిలకలడోణ హనుమంతు, అశోక రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కూమర్, సూగురు బాస్కర్ రెడ్డి,బెళగల్ గుండేష్, ఉసేని,యస్ సి సెల్ నాయకులు మారేప్ప, యోబు, జోజి, ఐ టిడిపి సల్మాన్ రాజు, నీలకంఠ, చిదానంద, విరేష్ తదితరులు పాల్గొన్నారు

# పాత పెన్షన్ విధానం అమలయ్యేదాకా పోరాడుతాం

### ఫ్యాప్టో ఎ పి సి పి ఎస్ ఇ ఎ




కర్నూలు, సెప్టెంబర్ 23 విభారె న్యూస్ :ఫాప్టో మరియు ఎ పి సి పి ఎస్ ఇ ఎ. అదర్వ్యంలోకర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు గాంధీ విగ్రహము ఎదుట జి పి ఎస్ కు వ్యతిరేకంగా నినాదాలతో నిరసన ప్రదర్శన జరిగింది .ఈ కార్యక్రమము నకు కర్నూలు జిల్లా ఆప్తా ప్రధాన కార్యదర్శి సేవాలల్ నాయక్ అధ్యక్షత వహించారు.రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు సంబంధించి ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నేతగా ప్రజా సంకల్ప యాత్రలో గల్లి గల్లిన మేము అధికారంలోకి వస్తే ఒక వారం లోపే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అధికారంలోకి వచ్చి ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ కమిటీలతో కాలయాపన చేసి చివరకు జిపిఎస్ ను అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా మంత్రి మండలి ఆమోదాన్ని తెలపడాన్ని రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ కే. ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ హృదయ రాజు ,జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సెక్రటరీ జనరల్ ఎస్. గోకారి జీ.తిమప్పలు, రాంభూపాల్ రెడ్డి ఎ పి సి పి ఎస్ ఇ ఏ రాష్ట్ర కార్యదర్శి మరియు లింగా రెడ్డి ఎ పి సి పి ఎస్ ఎ జిల్లా గౌరవ అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. కర్నూల్ తాలూకా ఫ్యాప్టో ఆధ్వర్యంలో సాయంత్రం కలెక్టరేట్ వద్ద గాంధీ విగ్రహం దగ్గర జరిగిన నిరసన ప్రదర్శనలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మేము అధికారంలోకి వచ్చిన ఒక వారంలోపే సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెస్తామని హామీ ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో చేసి రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగులు ఉపాధ్యాయులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలూ గడుస్తున్నప్పటికీ సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ నుఅమలు చేయకుండా దాన్ని స్థానంలో దుర్మార్గమైన జిపిఎస్ ను తెస్తూ మంత్రిమండలి ఆమోదాన్ని తెలిపి శాసనసభలో బిల్లు పెడతా మనడాన్ని ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఎన్నికల ముందు ఎటువంటి హామీలు ఇవ్వకుండానే రాజస్థాన్ చత్తీస్గఢ్ పంజాబ్ హిమాచల్ ప్రదేశ్ సిక్కిం తదితర రాష్ట్రాలు ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగులు ఉపాధ్యాయుల భద్రత కొరకు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేశారన్నారు. అక్కడ అమలుకు సాధ్యమైనటువంటిది ఇక్కడ ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఏరు దాటే వరకు రాజన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్లుగా ఈ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం ఉందన్నారు. శాసనమండలిలో బిల్లు పెట్టిన రోజునే కలిసివచ్చే అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో కలిసి అసెంబ్లీ ముట్టడికైనా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విధానంను వ్యత్రిరేకిస్తూ 25 వ తేది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ లకు చలో కలక్టరేట్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.దీనికి జిల్లా వ్యాప్తంగా అందరు ఉద్యోగ ఉపాధ్యా యు లు తరలి వచ్చి మన ఆకాంక్ష ను ప్రభుత్వము నకు తెలియచేయాలి.మొండిగా ప్రభుత్వం జిపిఎస్ కు బిల్లుకు శాసనసభల్లో లో ఆమోదం తెలిపితే రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్నటువంటి 13 లక్షల ఉ ద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు వారి కుటుంబాలు మొత్తం 70 లక్షల మంది ఓటర్లు ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి సమస్యలు పిఆర్సి బకాయిలు డిఏ బకాయిలు జెడ్పిపిఎఫ్ ఏపీ జి ఎల్ ఐ రుణాలు ఫైనల్ చెల్లింపులు సరెండర్ బిల్లుల మంజూరు కొరకు ప్రజాస్వా మ్య పద్ధతిలో శాంతియుతం గా నిరసనలు ,ధర్నాలు , ఏర్పాటు చేయబో తే అక్రమంగా గృహనిర్బం ధం చేయడం, అరెస్టులు చేయడం , బైండో వర్ కేసులు పెట్టడం ప్రజా స్వామ్య పద్ధతిలో ఉన్న ప్రభుత్వాలకు తగదన్నారు. ఈ ప్రభుత్వం కూడా నిరసనలు ధర్నాలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని అధికారంలోకి వచ్చినామన్న విషయాన్ని గుర్తించుకో వాలన్నారు ఈ సమావేశంలో ఫ్యాప్టో సభ్య సంఘం నాయకులు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ జయరాజు ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పీకే జనార్దన్ ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రంగన్న ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద౯ర్శులు ఇస్మాయిల్ మర్యా నందం, అప్టా నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజాసాగర్, రఫీ, రాజేష్ డి టి ఎఫ్ నుండి రోషన్న, సుబ్బరా యుడు ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి శ్రీనివాస్ యాదవ్, వై నారాయణ బిటి ఏ నుండి అధ్యక్ష ప్రధాన వి కార్యదర్శులు బి భాస్కర్ సుధాకర్ ఏపీ సిపిఎస్ ఈఏ నుండి శ్రీనివాస రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,మురళి నాయక్, రమణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మొక్కలు నాటుకుందాం పర్యావరణ కాపాడుకుందాం

### – స్మశాన వాటికలో మొక్కలు నాటిన వైసిపి నాయకులు బోయ అల్లయ్య



పెద్దకడుబూరు సెప్టెంబరు 23:(విభారె న్యూస్) పెద్దకడబూరు మండల పరిధిలోని కంబాలదిన్నె. గ్రామంలో గతంలో సొంత నిధులతో ముళ్ళకంపను తొలగించడం జరిగింది. పర్యావరణ కాపాడుకుందాం చెట్లను పెంచుకుందాం అన్న ఆలోచనతో స్మశాన వాటి నాటడం. జరిగిందని గ్రామ వైసిపి నాయకులు బోయ అల్లయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి..రాష్ట్రయువనాయకులు..ప్రదీప్‌రెడ్డి.రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు. పురుషోత్తంరెడ్డి...మండలకన్వీనర్,రామ్మోహన్ రెడ్డిఆధ్వర్యంలో ఈ కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. పర్యావరణ కాపాడు కుందాం అన్న లక్ష్యంతో గ్రామాన్ని అభివృద్ధి జరుగుతుందన్నారు.. తెలియజేశారు.

# జీనియస్ గ్లోబల్ జూనియర్ కాలేజి లో ఇండియన్ స్వచ్ఛత లీగ్ అవగాహన సదస్సు

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 23, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో గాంధీ నగర్ లోని జీనియస్ గ్లోబల్ జూనియర్ కాలేజి లో జీనియస్ గ్లోబల్ జూనియర్ కరెస్పాండెంట్ గంగాధర్ రెడ్డి, ప్రిన్సిపల్ మునిస్వామి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి ఆదేశాల మేరకు డి.ఈ నీరజ, శ్రీనివాసులు శానిటషన్ ఇన్స్పెక్టర్ లు పాల్గొనిఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 సంబంధించిన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పరిశుభ్రత గురించి వివరిస్తూ , మారుతున్న నేటి ప్రపంచంలో పరిశుభ్రత పాత్రను తెలియజేస్తూ ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని , పట్టణంలో చేస్తున్నటువంటి శానిటేషన్ పనులలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనానికి గాని, సిబ్బందికి గాని అందజేయాలని సూచించారు.అలాగే మన చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని తెలిపారురు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో హనుమంత్ , అధ్యాపక బృందం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రజలకు పరిచయం చేయడమే..వెల్ఫేర్ ఆఫ్ ఇండియా లక్ష్యం

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 23, విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రజలకు పరిచయం చేయడమే వెల్ఫేర్ ఆఫ్ ఇండియా లక్ష్యం అని ఇండియా ఇన్చార్జ్ తపాలా అబ్దుల్ హకీమ్ ఆధ్వర్యం లో జానీ, ఇనాయతుల్లా, రహిమాన్, చాంద్ బాషా, ఖదీర్ ,రామాంజనేయులు పాల్గొని ఏర్పాటు చేసిన నూతన వెల్ఫేర్ ఆఫ్ ఇండియా ప్రారంభోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వెల్ఫేర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు సుభాన్ పేర్కొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గల్లీ నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ బద్ధమైనటు వంటి పాలన ప్రజలకు నేర్పడం, ప్రజాస్వామ్యం అంటే ప్రజలకు నేర్పడం,రాజ్యాంగ మన్న, ప్రజాస్వామ్యమన్న అధికారులకు, పాలకులకు నేర్పడం,ప్రజాస్వామ్యంలో అధికారులు గాని, పాలకులు గాని, యజమానులైన టువంటి ఓటర్లు, పౌరులుగా ఉన్నవారు తారుమారు అయిపోయి పౌరులు మాత్రం సేవకులుగాను, సేవకులుగా ఉన్న వారు అధికారులు గాను తలకిందు లుగా సమాజం రాజ్య మేలుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విలువలు ఉండవని అందుకే విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రజలకు పరిచయం చేయడమే వెల్ఫేర్ ఆఫ్ ఇండియా లక్ష్యం అనిఅన్నారు. గతంలో కాంగ్రెస్ వారు మహిళా బిల్లు ను తీసుకుని వస్తే అప్పుడు వ్యతిరేకించింది బిజెపి అన్నారు. ఎలాగయినా మరి వ్యతిరేకించిన బిజెపి వారు ప్రస్తుతం బీజేపీ వారు 33 శాతం మహిళా బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశపెట్టారని అది



కూడా 2024 లో అప్లికేబుల్ లేదని,2029లో ఈ బిల్లు అప్లికేబుల్ అవుతుందని బీజేపీ చెప్పడం ఏమిటని ప్రశ్నించారు.ఈ బిల్లులో ఓబీసీ, మైనారిటీ మహిళలకు ప్రత్యేకమైన స్థానాలు ఏమీ లేవని విమర్శించారు.ఈ బిల్లు కేవలం సగమంది అగ్ర కులాలకు చెందిన మహిళల కొరకు దొడ్డి దారిన ప్రవేశపెట్టిన కుట్రపూరితమైన బిల్లని విమర్శించారు.మణిపూర్ లో దుర్మార్గమైన ఘటనలుజరుగుతుంటే దానిపై చర్చ జరుగుచుండగా వ్యక్తిగతస్వేచ్ఛను హరించే విధంగా బిల్లును తీసుకుని వచ్చారని,ఆ బిల్లు ద్వారా వ్యక్తీ యొక్క పూర్తి సమాచారం కేంద్ర ప్రభుత్వం తీసుకునే హక్కు కలిగి వున్నది తెలిపారు.ఈరెండు చట్టాలకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్న రెండు ప్రాంతీయ పార్టీలు అవి బీజేపీ పార్టీలు కానప్పటికీ వాటి బలహీనతలు ప్రకారం ఇటువంటి దుర్మార్గపు చట్టాలకు మద్దతునివ్వడం బాధాకరమనివిచారం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు అరెస్ట్ కూడా కేంద్రమంత్రి అమిత్ షా సైబర్ ద్వారా జరుగు తుందన్నారు.ఆంధ్రప్రదేశ్ లో లక్షలాదిగా ఓట్లను తొలగించారని అందుకే చెక్ యువర్ ఓటు,ఎన్రోల్ కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతి ఓటరును తన ఓటును చెక్ చేసుకొనే విధంగా అవగాహన కల్పించాలని సంకల్పించిందని తెలిపారు.

## వొకేషనల్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం







కర్నూలు, సెప్టెంబర్ 23 విభారె న్యూస్ :స్థానిక బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో శనివారం నాడు " వ్యక్తిత్వ వికాసం " పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామకృష్ణ సేవ సమితి కార్యదర్శి డాక్టర్. ఐ.ఉ.శరత్ చంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి కష్టపడి చదవడం అనే అలవాటు ను తొలగించుకుని , ఇష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అలాగే నెగిటివ్ దృక్పథాన్ని విడనాడి, పాజిటివ్ దృక్పథం తో ఆలోచించాలన్నారు. .కార్యక్రమం లో రిటైర్డ్ ఇంగ్లీష్ లెక్చరర్ గోకారి, కళాశాల లెక్చరర్స్ జ.ఎ రామకృష్ణ, ఎన్ .విజయశేఖర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వకుళ నదిలో యువకుడు గల్లంతు...



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23విభారె న్యూస్:- శుక్రవారం రాత్రి జరిగిన నిమజ్జనోత్సవంలో విషాద ఘటన చోటుచేసుకుంది .. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళ్తే శుక్రవారం ఆళ్లగడ్డలో వినాయక నిమజ్జనం వేడుకలు జరిగాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా నిమజ్జనం కొనసాగింది. ఈ క్రమంలో ఒక విగ్రహాన్ని క్రేన్ ద్వారా వక్కిలేరులో నిమజ్జనం చేస్తుండగా ముగ్గురు యువకులు నీళ్లలో పడిపోయారు. వీరిలో ఇద్దరు వెంటనే క్రేన్ పైకి చేరుకోగా పుల్లారెడ్డి వీధికి చెందిన శేఖర్ రెడ్డి నీటి ఉధృతిలో కొట్టుకొని పోయాడు. పోలీసులు ఎంత గాలించినా అతడి ఆచూకీ లభించలేదు. శనివారం కూడా అతడి ఆచూకీ లభ్యం కాకపోవడంతో బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాలింపు కోసం ప్రత్యేక సిబ్బందిని రప్పించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు.

## విశ్వనాథ్ రెడ్డి ని విమర్శించే స్థాయి ఎల్లారెడ్డికి లేదు



మంత్రాలయం, సెప్టెంబర్,23, (విభారే న్యూస్ ):వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి ని విమర్శించే అర్హత టీడీపీ నాయకులు చిలకలడోణ బ్రోకర్ ఎల్లారెడ్డి కి లేదని వగరూరు సర్పంచ్ లింగా రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వగరూరు గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల సహాయ సహకారాలతో వగరూరు గ్రామంలో విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రూ 14 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. టీడీపీ హయాంలో ఎన్నాడు కూడా మీరు ఎకర భూమి కి నీళు ఇవ్వలేదు. మా విశ్వనాథ్ రెడ్డి వైయస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారి చొరవతో 6 గ్రామాల రైతులకు సాగునీరు అందిస్తే డబ్బులు వసూలు చేశారని ఆరోపణ చేయడం సరికాదు. నువ్వు పార్టీ పేరు తో 5 మందిని వెంట పెట్టుకుని తిరగడం కాదు. రా ఉర్లోకి అభివృద్ధి అంటే చూపిస్తా. టీడీపీ, జనసేన నాయకుల ఇళ్ల కు కూడా తాగునీటి ని అందించిన ఘనత మా విశ్వనాథ్ రెడ్డి ది. ఇంకొక సారీ విశ్వనాథ్ రెడ్డి గురించి మాట్లాడితే బాగుండదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సర్దార్ భగత్ సింగ్ 116 జయంతిని జయప్రదం చేయండి




కర్నూలు, సెప్టెంబర్ 23 విభారె న్యూస్ : సెప్టెంబర్ 28న స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 116 జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె శ్రీనివాసులు, యు కారుమంచి పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక సీఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశం లో పాల్గొన్న శ్రీనివాసులు కారుమంచిలి మాట్లాడుతూ పరాయి పాలన నుండి భారత దేశ విముక్తి కోసం నువ్వు నువ్వు మీసాల వయసులోనే ఉరుతాడిని ముద్దాడి దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తృణపాయంగా వదిలిన సర్దార్ భగత్ సింగ్ దేశంలోని విద్యార్థులకు యువకులకు ఆదర్శమని అలాంటి ఆదర్శప్రాయుడి 116 జయంతి సెప్టెంబర్ 28న జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలన్నారుసర్దార్ భగత్ సింగ్ చిన్న వయసులోనే దోపిడీ లేని, అసమానతలు లేని సమాజం కోసం కలలుగని తన కల సహకారం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వతంత్ర యోధుడని వరకు నియాడారు , అయితే నేటి ప్రభుత్వాలు స్వాతంత్ర సమరయోధుల కలలకు విరుద్ధంగా దేశంలో అసమానతలు పొంచి పోషించే విధంగా వారి విధానాలు ఉన్నాయని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలు కేవలం ధనిక వర్గానికి మేలు చేసే విధంగా ఉన్నాయి తప్ప సామాన్య మధ్యతరగతి ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ ప్రభుత్వం ఆ హామీని గాలికి వదిలేసి ఉన్న ఉద్యోగాలనే ఊడగొట్టి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అప్పనంగా ఆదాని అంబానీలకు అప్పజెప్తూ ఇదేమని ప్రశ్నించిన యువకుల పైన మేధావుల పైన దేశద్రోహం కేసులు పెడుతూ వాక్ స్వాతంత్ర హక్కును కాలరాస్తూ దేశంలో నిరుద్యోగం పెంచి పోషిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా రాష్ట్ర అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుండి ఇలాంటి ఉద్యోగం నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగం పెంచి పోషించడంతోపాటు అనేక మత్తు పదార్థాలకు కల్తీ మందులకు అడ్డంగా మారినప్పటికీ వాటిని అరికట్టలేక పోవడం సిగ్గుచేటు అన్నారు ఇలాంటి వాటిని తిప్పికొట్టేందుకు యువత ఉపాధి అవకాశాల పొందడం కోసం భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మతోన్మాద రాజకీయాల పైన పోరాడి దేశవ్యాప్త యువకులందరికీ సమాన హక్కు, ఉపాధి పొందే హక్కు కోసం ఉద్యమించి సాధించుకున్నప్పుడే భగత్ సింగ్ నిజమైన నివ్వాలని కావున యువత ఆ వైపున ఉద్యమాలకు సిద్ధం కావాలని వారి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బిసన్న, నగర నాయకులు కాసిం, చంటి, రహమాన్, శ్రీకాంత్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాధములో గాయపడిన అర్పిలకు,ఓబీ లకు వైద్యఖర్చులు ప్రభుత్వమే భరించాలి,వెంటనే ఎక్సగేయాసియా చెల్లించాలి

### ఏపీ మెప్మా(ఆర్.పి)ఉద్యోగుల సంఘం(సీఐటీయు) డిమాండ్



కర్నూలు,సెప్టెంబర్ 23 విభారె న్యూస్ :విజయవాడలో జరుగుతున్న శిక్షణ నిమిత్తము కర్నూలు జిల్లా నుండి టి ఎల్ ఎఫ్ ఆర్పీలు,ఓ.బి లు పొదుపుగ్రూప్ మహిళలు బస్సు లో ప్రయనిస్తుండగా మెడిమి వద్ద యాక్సిడెంట్ కు గురి అయిన విషయము తెలిసిందే 20/9/2023 తెల్లవారు జాముున జరిగిన యాక్సిడెంట్లో 23 మంది మహిళలకు తీవ్రంగా గాయాలు అయి ఆస్పటల్లో వైద్యం పొందుతున్నారు వీరందరూ కోలుకునే వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి కుటుంబ ఖర్చుల నిమిత్తము ఒకొక్కరికి వెంటనే50 వేల రూపాయలు చెల్లించి ఎక్సేగ్రెసియా ఒకొక్కరికి 25 లక్షలు ప్రకటించాలని మెప్మా పిడి గారికి వినతి పత్రం ఇచ్చారు పిడి గారి తరుపున ఐ బి మురళి,టీఎంసీ ఎం.సుధా కర్ గార్లు స్వీకరించారు గాయపడిన వారిలో,జి.ధనలక్ష్మి,శివలీల, లత,రామలక్ష్మి మహేశ్వరమ్మ, రాధమ్మ, ఎస్తేరమ్మ,జయా శీల,మాధురి, షమ్మీ,శాలిబి ,ఖరిమున్నిసా, షఫీమున్నిసా, హేమ లత,పుష్పా,ప్రమిలా,జ్యోతి, శివగంగా,యు. సునీత,కుల్లాయ మ్మ,టి.లలిత,వై.కవిత, మణి ఉన్నారని. ఏపిమెప్మా(ఆర్.పి)ఉ ద్యోగుల సంఘము(సీఐటీయు) ఒకప్రకటనలో పేర్కొంది,వినతి పత్రం ఇచ్చినవారి లో జిల్లాకార్యదర్శి ఎస్.ఉమాదేవి,నగరఅధ్యక్షు రాలు పి.రుద్రమ్మ,నాయకులు బి.శ్రీదేవి,సి మహాలక్ష్మి ఆర్పీలు ఉన్నారు.

## మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, విఖ్యాత్ రెడ్డి దీక్షను భగ్నం చేసిన పోలీసులు...

### ఆళ్లగడ్డలోని నివాసంకు తరలింపు... నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై చట్ట ప్రకారం ముందుకు వెళ్దాం





ఆళ్ళగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 23 విభారె న్యూస్:- ప్రతిపక్ష నేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యత్ రెడ్డిలు నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద గత మూడు రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయం విధితమే. అయితే ఈ దీక్షలను శనివారం తెల్లవారుజామున నంద్యాల పోలీసులు భగ్నం చేసి అఖిలప్రియ, జగత్ విఖ్యాత్ రెడ్డి లను పోలీసు వాహనంలో ఆళ్లగడ్డకు తీసుకొని వచ్చారు. ఆళ్లగడ్డలోని నివాసంలోనికి వెళ్లేందుకు అఖిలప్రియ నిరాకరించారు.తాము ఇంకా దీక్షలోనే ఉన్నామని ఇంటి ముందున్న టెంట్ లోనే దీక్షను కొనసాగిస్తామని అందుకు అనుమతించకపోతే పోలీసు వాహనంలోనే దీక్ష చేస్తామన్నారు. ఈ దశలో సీఐలు హనుమంత్ నాయక్ , రమేష్ బాబు, చంద్రబాబు తో ఆమె వాగ్వాదం చేశారు. దీక్ష మూడో రోజుకు చేరడంతో పోలీసులు భూమా అఖిలప్రియ, జగత్ విఖ్యాత్ రెడ్డి లను ఆళ్లగడ్డ సిహెచ్సికి తరలించారు. అక్కడ వైద్యులు వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు . అనంతరం పోలీసులు వారిని సముదాయించి పట్టణంలోని భూమా నివాసానికి తరలించారు. పట్టణ సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఇంటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై చట్ట ప్రకారం ముందుకు వెళ్దాం: అన్ని అనుమతులతో నిరాహార దీక్ష చేస్తున్న తనను పోలీసులు మహిళ అని కూడా చూడకుండా అర్ధరాత్రి అరెస్టు చేయడమేమిటని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. శనివారం నంద్యాలలో ఆమె దీక్షకు భగ్నం చేసే క్రమంలో నంద్యాల నుండి ఆళ్లగడ్డ పట్టణానికి తీసుకొని వచ్చారు. పోలీసు వాహనం నుంచే ఆమె విలేకరులతో మాట్లాడుతూ నిరసన తెలియజేసేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కును పోలీసులు కాలరాస్తున్నారన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా బలవంతంగా పోలీసులు తరలించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై తాను చట్ట ప్రకారం ముందుకు వెళ్తానన్నారు. డి.ఎస్.పి మహేశ్వరరెడ్డి తన సెల్ ఫోన్ లాక్కున్నారన్నారు. నంద్యాల డీఎస్పీ ఏ హక్కుతో తన వస్తువులను లాక్కుంటారని ఆమె ప్రశ్నించారు .దీక్ష శిబిరంలో కూర్చున్న తమ వారిపై పోలీసులు దాడులు చేశారన్నారు. చిన్నపిల్లలతో కలిసి తనకు మద్దతుగా కూర్చున్న దళిత మహిళలపై కూడా పోలీసులు దాడులు చేశారన్నారు. తాను వారందరితో దాడులు చేసిన వారిపై కేసులు పెట్టిస్తానన్నారు. బాధితులకు అండగా ఉన్నానన్న కక్షతో పోలీసులు తనపై కూడా కేసులు నమోదు చేస్తారని అయినా తాను వాటికి భయపడనన్నారు.

## 11వ రోజుకు చేరిన దీక్షలు



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- సెప్టెంబర్ 23 డోన్ పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కి నిరసన రిలే నిరాహారదీక్షలు 11వ రోజు కు చెరుకుంది. ఈ నిరాహారదీక్ష కార్యక్రమం డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్ గారి అధ్యక్షతన డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత దీక్షలో కూర్చున్న యువత కు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారు మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్య దర్శి వలసల రామకృష్ణ గారు సంఘీభావం తెలిపారు. ఈ నిరా హారదీక్షు సంఘీభావం తెలిపిన వారు: డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి రామసుబ్బయ్య, డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షు లు మల్లయ్య, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, మండలం ప్రధాన కార్యదర్శి శ్రీరాములు.

## అక్రమ రవాణా చేస్తున్న కర్ణాటక మద్యం...

### స్వాధీనం చేసుకున్న ఎక్సైంజ్ అధికారులు



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- సెప్టెంబర్ 23 శనివారం ప్యాపిలి మండలములోని జలదుర్గం గ్రామము వద్ద డోన్ ఎక్సైంజ్ ఎస్ఐ భీమ లింగం ఆధ్వర్యంలో 06 కర్ణాటక మద్యం బాక్స్ లను పట్టుకోవడం జరిగినది, అందులో ఒకొక్క బాక్స్ నందు 90 ఎమ్ఎల్ పరిమాణం కలిగిన 96 ఒరిజినల్ ఛాయిస్ గా ఉంది, మొత్తము 576 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనపరచుకున్నారు . దీనికి సంబందించిన ఈడిగా కృష్ణ మూర్తిని అరెస్ట్ చేయడం జరిగినది. తదుపరి పట్టుబడిన వ్యక్తిని విచారించగా కర్నూలు పట్టణమునకు చెందిన ఈడిగా గిరి బాబు అను వ్యక్తి మద్యం సరఫరా చేస్తారు అని తెలపడం అయినది. పై తెలిపిన ఇద్దరి వ్యక్తుల మీద కేసు రిజిస్టర్ చేసి, పట్టుబడిన ముద్దాయి కృష్ణ మూర్తిని, డోన్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగినది.

## జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి ఎంపీడీఓ ప్రభాకర్



పెద్దకడబూరు సెప్టెంబరు 23:( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న జగనన్న గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని ఎంపీడీఓ ప్రభాకర్ ఆదేశించారు. పెద్దకడబూరులోని మండల పరిషత్ ఆఫీసు నందు గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడానికి సీఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న గృహాల పథకం ప్రవేశపెట్టారన్నారు.

## హోమీ పిల్డ్అసిస్టెంట్లకు వేతనము పెంచాలి

పెద్దకడబూరు సెప్టెంబరు 23:( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం ఎంపీడీవో ప్రభాకర్ గారికి పెద్దకడబూరు మండలంలో 20 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ అందరూ,217 మంది మేటిలు మాకు కనీస అవసరాలు కల్పించాలని,ఎంపీడీఓ కు మేమురాండం ఇవ్వడం జరిగింది, 24 శాఖలకు అనుసంధానం చేస్తూ పని చేస్తున్నాం, మా జీతాలు పదివేలు మాత్రమే ఉన్నాయి, ప్రతిరోజు కష్టపడుతున్నాం, కానీ మాకు గుర్తింపు లేదు, మా మీద దయ ఉంచి, గౌరవనీయులు ముఖ్యమంత్రి గారు ఉపాధి సిబ్బంది అందరి సమస్యలు తీర్చాలి, అని కోరుకుంటున్నాం ఇందులో పాల్గొన్నవారు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది కోరుకుంటున్నాం.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**